



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 20, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## వైద్య పరిస్థితులను వెల్లడిస్తే విమర్శలా

బురద జల్లుతున్నారని ఎదురుదాడులా

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

.. వివరాలు 4లో



## జమిలి ఎన్నికలను బీజేపీ స్వాగతం

నిర్వహణ కోసం కేంద్రం కమిటీ ఏర్పాటు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

.. వివరాలు 4లో

# విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు

### అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి బండి ఆగ్రహం





రాజన్నసిరిసిల్ల,సెప్టెంబర్19 : విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు వస్తుంటే ఏం చేస్తున్నారంటూ అధికారులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. విద్యార్థులు తినే అన్నంలో రాళ్లు వస్తున్నాయని చెబుతున్నారు, మన పిల్లలకైతే ఇలాగే తినిపిస్తామా.. అని అధికారులను ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలను మంత్రి సందర్శించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారంటూ వారిని అడిగారు. విద్యార్థులు అన్నంలో

మిగతా 2 లో

# చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ధోరణి

- అన్ని రంగాల్లోనూ అవినీతి కార్యక్రమాలే
- మిషన్ భగీరథలో 15 నుంచి 20 వేల కోట్ల అవినీతి
- 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి..అప్పులు
- విపక్ష పార్టీ తీరుపై పొంగులేటి విమర్శలు



వరంగల్,సెప్టెంబర్18 : తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు

మిగతా 2 లో



### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

## వచ్చే నెలాఖరులోగా ప్రారంభించాలి

అధికారులకు సీఎస్ శాంతికుమారి ఆదేశం



## ప్రజాభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

రైతులను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి తరలింపు

ప్రభుత్వతీరును దుయ్యబట్టిన హరీష్ రావు


హైదరాబాద్,సెప్టెంబర్ 18 : రుణమాఫీ కోరుతూ పలువురు రైతులు ప్రజాభవన్ ముట్టడికి చేసిన యత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్ట్ చేశారు. జిల్లాల నుంచి కొందరు వచ్చేందుకు ప్రయత్నించగా వారిని కూడా అరెస్ట్ చేసి తరలించారు. అయితే దీనిని బిఆర్ఎస్ ఖండించింది. రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో

మిగతా 2 లో

## కౌలు రైతు, యజమాని మాట్లాడుకోవాలి..

'రైతు భరోసా'పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

- కొత్తగూడెంలో విమానాశ్రయంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి వినతి
- ఢిల్లీలో ప్రపంచ ఆహార సదస్సుకు హాజరై.. వ్యాపారవేత్తలతో సమావేశమైన తుమ్మల
- రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆహ్వానించిన మంత్రి



న్యూఢిల్లీ/ఖమ్మం, సెప్టెంబరు 19 : రైతు భరోసాపై కౌలు రైతు, భూ యాజమాని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో పంట పండించే రైతులకే రైతుభరోసా (రైతుబంధు) ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట ఎవరైతే పండిస్తారో వారికే ఆర్థిక చేయూత ఇవ్వాలని అందరూ చెబుతున్నారన్నారు. ఏపీలో మాదిరిగా కౌలు రైతు ఒప్పందాలు

(మిగతా 2వ పేజీలో)

## ప్రజాభవన్ చుట్టూ కంచెలు ఎందుకు?

రుణమాఫీ కోరితే రైతులను అరెస్టు చేస్తారా: కేటీఆర్

ప్రజాభవన్‌కు రైతులు వస్తుంటే భయమెందుకు?



హైదరాబాద్: రుణమాఫీ కోరుతూ ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన రైతులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. 'రుణమాఫీ కోరుతూ చలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన రైతులను బుధవారం రాత్రి నుంచే అక్రమంగా అరెస్టు చేసి దొంగలు, ఉగ్రవాదుల్లా పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణం. పోలీసుల నిర్బంధకాండతో రైతుుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతుున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులను పోలీుసుులు బేషరతుగా విడుదల చేయాలి. రుణమాఫీపై హామీ ఇచ్చి మోసం చేసినందునే రైతులు ఆందోళన చేస్తున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా రైతులు సంఘటితమై చేస్తున్న ఉద్యమం ఆగదు. దగా చేసిన

(మిగతా 2వ పేజీలో)

# యూనివర్సిటీ కార్పస్‌కు సహకరించాలి



- భవన నిర్మాణాల్లో భాగస్వాములు కావాలి
- శిక్షణ పొందిన వాళ్లకు మీరే ఉద్యోగాలివ్వాలి
- స్పోర్ట్స్ వర్సిటీకి బడ్జెట్లో వెయ్యి కోట్లు!: సీఎం
- వచ్చే నెల నుంచే గచ్చిబౌలిలో స్కిల్ తరగతులు
- హెల్త్ కేర్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్‌లో కోర్సులు
- 2 నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి: సీఎం




# కాప్రా సర్కిల్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

**అసలు టౌన్ ప్లానింగ్ విభాగం పని చేస్తుందా?**
**లక్షల్లో జిహెచ్ఎంసి ఆదాయానికి గండి**
**జేబులు నింపుకుంటున్న అధికారులు,నాయకులు**
**రిటైర్మెంట్ సాకుతో ఏసిపి తెరచాటు బాగోతం**
**డీసీ గారు సర్కిల్లో ఇదేమి తంతు**










కాప్రా, వార్తమిర్రర్ : కాప్రా సర్కిల్ లో అసలు అధికార యంత్రాంగం అంటూ ఉందా,ఉంటే పనిచేస్తుందా లేక నిద్రమత్తులో ఉందా అని పుర ప్రజలు వాపోతున్నారు.సర్కిల్లోని ఆరు డివిజన్లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు విమర్శిస్తున్నారు.ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం అసలు ఉందా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏపీపి,టిపివోలు,నాక్ ఇంజనీర్లు,చైన్ మెన్లు నిద్రపోతున్నారా అని వారు ప్రశ్నిస్తున్నారు.ప్రధాన రహదారుల వెంట అడ్డగోలుగా ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తూ కార్పొరేట్ సంస్థలకు అద్దెలకు ఇస్తూ లక్షల్లో సంపాదిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి లక్షల్లో గండి కొడుతున్న తీరు కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు,సిబ్బందికి కనిపించకపోవడం బాధాకరమని వారు అంటున్నారు.ఏసీపీ,టీపీఎస్ లు, నాక్ ఇంజనీర్లు,చైన్ మెన్లు రోజురోజుకు తమ అక్రమ సంపాదన ఎంత అని లెక్క చూసుకుంటున్నారే తప్ప, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్న ధ్యాసే లేదని వారు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ ను ప్రణాళిక బద్ధంగా నిర్మించాలని అహర్నిశలు శ్రమిస్తుంటే కింది స్థాయి సిబ్బంది తూట్లు పొడుస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.కాప్రా, ఏఎస్ రావు నగర్ డివిజన్లలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను చూస్తే ఎవరైనా అవ్వ అనాల్సిందే. ఏఎస్ రావు నగర్ ప్రధాన రహదారిపై పాత నిర్మాణం పై ఎలాంటి అనుమతులు లేకుండా రెండంతస్తులు అదనపు ఫ్లోర్లు నిర్మిస్తే మొక్కుబడిగా కూల్చిన నెల రోజులకే ఆ నిర్మాణం పూర్తి చేసుకుంది.కార్పొరేట్ సంస్థకు అద్దెకిచ్చి నెలనెలా లక్షల్లో అద్దె పొందుతున్నారు.జిహెచ్ఎంసి ఆదాయానికి మొండి చెయ్యి,అధికారులు,నాయకుల జేబుల్లోకి డబ్బులు. శ్రీనివాస్ నగర్ కాలనీలో సెల్లార్ అనుమతులు లేకున్నా అనుమతులకు విరుద్ధంగా సెల్లార్ తో పాటు అయిదు అంతస్తులు నిర్మిస్తున్న అధికారులకు కనిపించకపోవడం విచారకరం.కాప్రా డివిజన్ పరిధిలోని విజయ స్కూల్ వద్ద అశోక్ కాలనీలో స్టిల్ట్ ప్లస్ ఫైవ్ అపార్ట్మెంట్ అనుమతులు ఉండగా అదనంగా సుమారు అర ఫ్లోర్ ను అక్రమంగా నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.గణేష్ నగర్ లో సుమారు 300 గజాల స్థలంలో అక్రమంగా భారీ షెడ్డు నిర్మిస్తూ సర్కిల్ ఆదాయానికి గండి కొడుతున్న తమకేమీ సంబంధం లేనట్టుగా టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులెత్తేస్తున్నారు.అడపదడపా ఉక్కుబడి కూల్చివేతలతో అక్రమ నిర్మాణ దారుల వంత పాడుతున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే కాప్రా సర్కిల్లో లెక్కలేనన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చిత్తశుద్ధి లేని టౌన్ పని విభాగం అధికారులు, సిబ్బంది వల్ల జిహెచ్ఎంసికి లక్షల్లో ఆదాయాన్ని గండిపడుతోంది.ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

PASSPORT LOST
I, MOHAMMAD YOUNUS S/O Mohammad Yousuf Ramannapet Village And Mandal, Yadadri BhongiriDistrict.Telangana,India I Have Lost My Original Passport No.T4746623 While Going To Xerox Centre From Home In Ramannapet On 10-01-2024, Anybody Found Please Inform: 9849794705,790385507
NLG







## గడియ గౌరారంలో ఘనంగా గణేశుని శోభాయాత్ర

వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం లోని గడియ గౌరారం గ్రామంలో గణేశుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. భక్తులు, చిన్నారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భజన కార్యక్రమాలతో కన్నుల పండుగగా గణేశుని శోభాయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పత్తి వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్ రాములు, టిఆర్ఎస్ నాయకుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు పాల్గొని, భక్తుల నుద్దేశించి మాట్లాడారు. గణేశుని శోభాయాత్ర సామరస్యంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. గణేష్ ని నవరాత్రి ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో గడియ గౌరారం గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# బొడ్రాయి పండుగ కు నోచుకోని 'సంస్థాన్'

- బొడ్రాయి పండుగ జరుపకపోవడం వల్లే వానలు కురవడం లేదంటున్న గ్రామస్తులు
- బొడ్రాయి పండుగ గురించి పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు
- రాజకీయ చైతన్యం మిన్న - కానీ గ్రామానికి పెద్ద దిక్కు సున్నా
- బొడ్రాయి పండుగ నిర్వహణ కోసం యువత నడుము బిగించాలి

**( వార్త మిర్రర్ ప్రతినిధి/ గొల్లూరి గణేష్ సాగర్ )**

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాలు నడవకపోవడం, యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు దొరకకపోవడం, విద్య వ్యవస్థలో వెనుకబాటు, వ్యవసాయంలో పెద్దగా లాభాలు లేకపోవడం, ఉద్యోగాలు చేయాల్సిన యువత, రాజకీయంగా ఎదగాల్సిన యువత మద్యానికి అలవాటు పడడం వర్షాలు పడకపోవడం, మన గ్రామ చెరువులు, కుంటలు కూడా నిండకపోవడం, కారణం ఏమిటి గ్రామానికి ఏమైనా కీడు సోకిందా...? అంటే గ్రామస్తులు అవుననే అంటున్నారు. చిన్న చిన్న గ్రామాలలో సైతం బొడ్రాయి పండగలను జరుపుకుంటుంటే, సంస్థాన్ నారాయణపురం లో మాత్రం అందుకు భిన్నంగా ఇప్పటివరకు బొడ్రాయి పండగ జరపకపోవడమే కారణమని అంటున్నారు.

### రాష్ట్రంలో అతివృష్టి... సంస్థాన్ లో అనావృష్టి

రాష్ట్రమంతా వర్షాలతో చెరువులు కుంటలు నిండి పొంగిపొర్లుతున్న మన గ్రామంలో మాత్రం చెరువు కాదు కదా..కుంట కూడా నిండలేదు. వర్షాలు లేక పత్తి రైతులు పడ్డ బాధలు మనం చూస్తూనే ఉన్నాము. మన వ్యవసాయం పరిస్థితులు కూడా మనకు తెలుసు మన జిల్లాలోని వ్యవసాయదారులు 10 ఎకరాలు భూమి ఉంటే పది ఎకరాలు పంటలు పండిస్తుంటే మన గ్రామంలో ఆరు ఎకరాలు ఉన్న రైతు కూడా మన ప్రాంతంలో రెండు ఎకరాలలో కూడా పంట వేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నాము. గ్రామ నాయకులు గ్రామ వ్యాపార..వ్యవసాయ ...ఉద్యోగ..ఆరోగ్య .. సమస్యలను అర్థం చేసుకోవాలి. గ్రామానికి మంచి జరుగుతుందని నమ్మకం ఉన్న మన గ్రామ బొడ్రాయి పండుగను నిర్వహించేలా ప్రయత్నాలు చేయాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలలో చిన్నచిన్న గ్రామాల్లో గ్రామ పెద్దల మాటకు కట్టుబడి పార్టీలకు అతీతంగా తమ గ్రామానికి కీడు జరగకూడదని వ్యవసాయాలు పండాలని వ్యాపారాలు జరగాలని యువతకు ఉద్యోగ అవకాశాలు దొరకాలని పిల్లలు ఉన్నత చదువులు చదవాలని గ్రామం ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఎంతో నమ్మకంతో గ్రామ దేవతల మొక్కుకొని ఉమ్మడిగా తమ గ్రామ బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. సంతోషంగా జీవిస్తున్నారు. సంస్థాన్ గ్రామంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్న ఎన్నో సంవత్సరాలుగా బొడ్రాయి నిర్మాణం చేపట్టాలి బొడ్రాయి పండుగ జరపాలి.!జరపాలి.!అనడమే తప్ప ఏ నాయకుడు ముందు నిలబడి అన్ని కుల సంఘాల అధ్యక్షులను కలుపుకొని అన్ని పార్టీ నాయకులను కూర్చుని మాట్లాడి బొడ్రాయి పండుగను జరుపుదాం గ్రామానికి చాలా మంచిదని చెప్పడానికి గ్రామానికి పెద్దదిక్కు లేకపోవడమే కారణమని తెలుస్తుంది. ఉప ఎన్నికల నుంచి సాధారణ ఎన్నికల వరకు ఓటుకు డబ్బులు ఇస్తున్నారే కానీ, తమ నాయకుని పుట్టినరోజుకు పెట్టే ఖర్చులు పెడుతూనే ఉన్నారు, గ్రామంలో ఒక మిత్రునికి ఆపద వస్తే మిత్రులు అంతా కలిసి తల ఇంత వేసుకుని ఆపదలో ఉన్న మిత్రుడికి 50,000 వేలో లక్ష రూపాయలు జమ చేసి ఇస్తున్నాం , గ్రామం కోసం గ్రామ ప్రజల కోసం ఇంటికి ఇంత వేసుకొని గ్రామంలోని బొడ్రాయిని నిర్మించలేమా..!బొడ్రాయి పండుగ జరుపుకో లేమా .! గ్రామంలోని అన్ని పార్టీల్లో రాజకీయ చైతన్యం , చైతన్యం గ్రామ అభివృద్ధి పై లక్ష్యం ఉన్న నాయకులకు గ్రామ బొడ్రాయి ఆలోచన రాకపోవడం విడ్డూరం.?. గ్రామ సంక్షేమం దృష్ట్యా నారాయణపురం లోని యువత ముందుకు వచ్చి బొడ్రాయి పండుగ ను జరిపేందుకు నడుము బిగించాలి. బొడ్రాయి పండుగ నిర్వాహణ ద్వారానైనా గ్రామానికి పట్టిన అరిష్టం తీరుతుందేమోనని పెద్దలు అంటున్నారు.



### బొడ్రాయి పండుగను నిర్వహించాల్సిందే...

ప్రతి గ్రామంలో బొడ్రాయి పండుగను నిర్వ హించడం అన్నది ఆనవాయితీగా వస్తోందని, మన గ్రామంలో కూడా బొడ్రాయి పం డుగను నిర్వహించేందుకు గ్రామస్తులు ఐక్యంగా ముందుకు రావాలి. యువత , గ్రామ పెద్దలు ముందు కొచ్చి బొడ్రాయి పండుగ నిర్వహణ భారాన్ని తమ భుజస్కందాలపై ఎత్తుకోవాలి.

**- బద్దుల శ్రీధర్ యాదవ్, చైర్మన్, బీకే యాదవ్ ఫౌండేషన్**



### బొడ్రాయి ఆలయాన్ని నిర్మించాలి... పండగ జరుపుకోవాలని

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో మనం నమ్మకంతో సాంప్రదాయాల కోసం గ్రామంలో ఎన్నో పండుగలు నిర్వహిస్తాం.! పంటలు వేసేటప్పుడు మంచి రోజును చూసి వేస్తాం, విద్యార్థులను స్కూల్లో చేర్పించేటప్పుడు మంచి రోజునే చూస్తాం ,వర్షాలు పడాలని కప్పల పండుగలు చేస్తాం నమ్మకం మీద ఆధారపడ్డ మనం, మన పూర్వీకుల ఆచారాలను పాటించాలి, మన గ్రామంలో కరువు తదితర సమస్యలు గ్రామంలో ఉన్నప్పుడు మన గ్రామం కోసం నమ్మకం కోసం, అందరం కలిసి బొడ్రాయి ఆలయాన్ని నిర్మించి,బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహిద్దాం

**- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

### బొడ్రాయి పండుగ జరపకపోవడం బాధాకరం




రాష్ట్రంలో మన జిల్లాలో కూడా గ్రామ బాగు కోసం గ్రామంలో వ్యవసాయం కోసం గ్రామానికి మంచి జరగాలని ఉద్దేశంతో జరిపే బొడ్రాయి పండుగను జరపకపోవడం నిజంగా బాధాకరం చిన్న చిన్న గ్రామాల్లో కూడా ఘనంగా నిర్వహిస్తారు వారి నమ్మకంతో సుఖంగా జీవిస్తారు, మనము ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాము అర్థం కాదు గ్రామంలో చాలా మంది గ్రామానికి కీడు సోకిందని అంటున్నారు ఎన్నో సందర్భాలలో వినాల్సి వస్తుంది. అన్ని పార్టీల నాయకులతో కుల సంఘాల పెద్దలతో మాట్లాడి బొడ్రాయి ని నిర్మించి, బొడ్రాయి పండుగను జరపాలని నా ఉద్దేశం నేను ప్రతి సంవత్సరం బొడ్రాయి పండుగ విషయంలో నాయకులతో మాట్లాడినప్పుడు అందరికీ బొడ్రాయి పండుగ చేయాలని ఉన్నప్పటికీ ఎవరు ముందుకు రావడం లేదు ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు స్పందించకపోవడం వల్ల బొడ్రాయి పండుగ జరపలేకపోతున్నాము అన్ని పార్టీ నాయకులను కలుపుకొని, గ్రామ పెద్దలను కలుపుకొని బొడ్రాయి పండుగ నిర్వహిస్తే బాగుంటుందని నా నా ఉద్దేశం **- బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్**



### బొడ్రాయి పండుగ నిర్వహించాలన్నది అందరి కోరిక

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బొడ్రాయి నిర్మాణము, బొడ్రాయి పండుగ గ్రామంలో నిర్వహించాలి అనే కోరిక అందరిలో ఉంది కానీ గ్రామ పెద్దగా ముందు నడిచి వివిధ పార్టీల నాయకులను, గ్రామ పెద్దలను గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులను మాజీ అధ్యక్షులను కూర్చొని మాట్లాడుకొని, రాష్ట్రంలో చెరువులు కుంటలు నిండి పొంగిపొర్లుతున్న మన గ్రామంలో చెరువు కాదు కదా కుంట కూడా నిండకపోవడం ప్రతి సంవత్సరం పంటలలో రైతులు నష్టపోవడం ఇతర వ్యాపారాలు కూడా లేకపోవడం మనకు గ్రామంలో ఇన్ని సమస్యలు ఉన్నప్పుడు ప్రజల ధైర్యం కోసం మన ప్రజల నమ్మకం కోసం గ్రామంలో బొడ్రాయి ఆలయాన్ని నిర్మించి, బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించాలనేది నా ఉద్దేశం **కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ**





## ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఇప్పించండి.. బాలాపూర్ లడ్డు అందజేయాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కోరిన బాలాపూర్ లడ్డు విజేత కొలన్ శంకర్‌రెడ్డి

వార్త మిర్రర్, రంగారెడ్డి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ లడ్డును వేలంలో 31 లక్షల వెయ్యి రూపాయలకు దక్కించుకున్నానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బండ్లగూడ ఖల్సా సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి ఆయనకు ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ లడ్డును అందజేయడానికి అపాయింట్మెంట్ ఇప్పించాల్సిందిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరారు. వేలంలో బాలాపూర్ గణేశుడి లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలన్ శంకర్ రెడ్డి నేరుగా హైదరాబాదు నుంచి కరీంనగర్ కు వెళ్లారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ నాలుగైదు రోజులలో ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ లడ్డును వేలంలో దక్కించుకున్న కొలన్ శంకర్ రెడ్డి బిజెపి నేతలు శాలువాతో సత్కరించి, అభినందించారు.



## వివిధ ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా వివిధ గణేష్ మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ తాజ్పూర్ గ్రామంలో జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, డా, ర్యాకల శ్రీనివాస్ ని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు, అనంతరం గ్రామంలో మణికంఠ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గ్రామంలో మారమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో పాల్గొన్నారు వివిధ వినాయక నవరాత్రుల సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపాలకు ముఖ్య అతిథిగా డా, ర్యాకల శ్రీనివాస్ ని ఆహ్వానించారు, యువజన సంఘాలు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు డా, ర్యాకల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానం చేసి జ్ఞాపకలను అందజేశారు, ఈ సందర్భంగా డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో భక్తి భావన పెంపొందించడానికి గణేష్ ఉత్సవాలను భక్తి భావనతో క్రమశిక్షణతో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ప్రతి ఒక్కరు గణపతి పూజ కార్యక్రమానికి హాజరై ఆ గణనాథుని దీవెనలు పొందాలని తెలిపారు



## గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) గ్రామపంచాయతీ ఎన్నికలు 2024 నిర్వహించుట ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాపైన మిర్యాలగూడ మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలిపిందుకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటర్ల జాబితా పైన ఏమైనా అభ్యంతరాలు చెబుతున్నారు ఉంటే ఈ నెల 9న మధ్యాహ్నం వరకు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించాలని కోరారు. స్వీకరించిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈ నెల 26న పరిష్కారం చేస్తారని ఈ నెల 28న గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారన్నారు. సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఎం. రవినాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షుడు పులి విద్యాసాగర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె. బసవయ్యగౌడ్, మాజీ ఎంపిపి ఎస్కే జిందా, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ పాల్గొన్నారు



## 55 సం.ల నుండి 61 సంవత్సరాలలోపు ఉన్న వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వినతి పత్రం అందజేతబీ

మోత్కూరు వార్తా మిర్రర్ సెప్టెంబర్ 19పూర్వం నుండి వార సత్వంగా సేవలందిస్తూ చాలీ చాలని జీతంతో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలను ఆదుకోవాలని 55 సంవత్సరాలు దాటిన 61 లోపు ఉన్న వీఆర్ఏ ఉద్యోగస్థుల కుటుంబాలలో వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కి వినతి పత్రం అందజేశారు . మోత్కూర్ లో పలువురు వీఆర్ఏలు బీర్ల ఐలయ్య %d% మందుల సామేల్ ని కలిసి వారి సమస్యలు వివరించారు. గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం తీసిన 81. 85. 98 జీవోలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త జీవోలు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు 55 ఏండ్ల పైబడి 61 లోపు ఉన్న వీఆర్ఏలకు గుర్తింపు కార్డుల జారీ నిలిపి వేసి వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ జీతంతో వారసత్వంగా ఈ ఉద్యోగం చేస్తున్న అనేక కుటుంబాలు ఆర్థిక స్తోమత నేడు రోడ్డున పడుతున్నాయని వారు వివరించారు. సిఎం దృష్టికి రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు తీర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , తన వంతు కృషి చేసి సమస్య పరిష్కారం చేసే దిశగా పాటు పడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ %d% అడ్డగూడూరు %d% గుండాల మండలాల వీఆర్ఏలు బోల్ల సాయిలు , దొంతరబోయిన వెంకటయ్య , బత్తిని వెంకటేష్ , మేకల యాదగిరి , తదితరులు పాల్గొన్నారు

## బైక్ ఢీ వృద్ధురాలి మృతి



మిర్యాలగూడ , సెప్టెంబర్ 19:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం జటావత్ కాంతి(61) జటావత్ తండా అను కూలి, గ్రామం నుండి 6నడుచుకుంటూ తన పొలంకు వెల్తున్న క్రమంలో, అదే గ్రామానికి చెందిన జటావత్ నవీన్ మోటార్ సైకల్ పై మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం వైపు ను%శీ%డి అతని తండాకై వెళ్ళుతూ వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి గ్రామ శివారులో కాంతి నకు బలంగా టక్కరు ఇవ్వగా ఆమె తలకు, కాళ్ళకు, చేతికి బలమైన రక్త గాయాలు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించగా చికిత్స పొందుతూ నిన్న 5.30 గంటలకు చనిపోయినదని రూరల్ సీఐ అన్నారు. మృతురాలు కుమారుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదుపై నవీన్ పై కేసు నమోదు పరచి, పోస్ట్ మార్టం అనంతరం శవాన్ని అప్పగించనైనది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం కలరని హెడ్ కానిస్టేబుల్ జనకిరాములు తెలిపారు.

# పదవులు ఎవరికి శాశ్వతం కాదు:కేటీఆర్

**తొమ్మిది నెలల్లోనే ప్రజలకు బాగా అర్థమైంది**

**చీకటి వస్తేనే వెలుతురు విలువ తెలిసింది**

**బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని పోషిస్తాం**

**నగర ప్రజలు బిఆర్ఎస్ కు పట్టం కట్టారు**

**గ్రామీణ ప్రజలు హామీలను నమ్మి మోసపోయారు**



కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్19:పదవులు ఎవరికి శాశ్వతం కాదని ఉన్నంతకాలం అభివృద్ధికి,ప్రజలకు ఏమి చేసామన్నదే ముఖ్యమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.కుషాయిగూడ టీఎస్ఐఐసి కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత 26 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్న సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిని కేటీఆర్ అభినందించారు.వేలాదిగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకున్నారని,రేవంత్ రెడ్డి కల్లిబొల్లి మాటలు ఉన్న మీ మోసపోయారని 9 నెలల పాలనలో ప్రజలకు బాగా అర్థమైంది అన్నారు.చీకటి వస్తేనే వెలుతురు విలువ తెలిసినట్టుగా కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచి పాలన,సంక్షేమ పథకాలు తెలిసాయని అన్నారు.ఓడినా బాధ లేదు ప్రతిపక్షంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని, ప్రజలకు మేలు జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి గ్రామీణ ప్రజలు మోసపోయారని,నగర ప్రజలు మాత్రం కెసిఆర్ పాలననే కోరుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తప్పకుండా నిర్మాణాత్మకంగా,బాధ్యతాయుతంగా ప్రతిపక్షంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి,ఏఎస్ రావు నగర్ డివిజన్ అభివృద్ధికి నా వంతుగా పూర్తిస్థాయిలో కష్టపడుతూనే ఉంటామని తెలిపారు. ప్రజల ఆశీస్సులు,భగవంతుని ఆశీస్సులు ఉంటే మళ్ళీ మీకు సేవ చేసే అవకాశం దక్కాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కెసిఆర్,కేటీఆర్ వల్ల తాను ఎమ్మెల్యేగా గెలిచారని నియోజకవర్గ ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.యువసేన యూత్ అసోసియేషన్ నిర్వాహకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరి ప్రోత్సహంతో 26 సంవత్సరాలుగా టిఎస్ఐఐసి కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,స్థానిక నాయకులు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,గీత,కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య,కాసం మహిపాల్ రెడ్డి,సాయి జన్ శేకర్,చందు,అభిషేక్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**

ఏటూర్ నాగారం, సెప్టెంబర్ 19, వార్త మిర్రర్,

గురువారం రోజున ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మండల నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.కష్టసుఖాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క గారి వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు సేవ చేస్తున్న మనసున్న నాయకుడు పైడాకుల అశోక్ గారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మాజీ జడ్పీటీసీ ఎన్ కెసి చందు, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,ఎండీ సలీం ఖాన్ - వలియాబి,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక,మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ,మండల మహిళా



కోర్డినేటర్ గికూరు భాగ్య,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మమ్మనేని రమేష్,టౌన్ ప్రధాన కార్యదర్శి మామిడి రాంబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,కుక్కల రాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముస్తఫా, కర్ల తరుణ్,నగవత్ కిరణ్,పెద్ది రాజబాబు, చంటి,వికాస్, జగజంపులు సమ్మయ్య,కొప్పుల సరిత, పోలబోయిన గోపాల్,బోట నాగేష్,మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీనివాస్, శ్రీరాములు, భరత్ పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కంచ ఐలయ్య ని కలిసి ఐలమ్మ,గాడ్గే చరిత్ర పుస్తకాలను అందజేసిన ఓరుగంటి వెంకటయ్య

### - శాలువాతో సన్మానించిన ముత్యాల నర్సింగరావు,కేతూరి రవి

హైదరాబాద్, సెప్టెంబర్ 19(వార్త మిర్రర్):

హైదరాబాద్ తార్నాక ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కంచ ఐలయ్య సార్ ని గురువారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి వీరనారి ఐలమ్మ, సంత్ గాడ్గే బాబా జీవిత చరిత్ర పుస్తకాలను అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు,టీఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి,రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య. ఈసందర్భంగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య సార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తితో ,సంత్ గాడ్గే బాబా సేవ దృక్పథంతో నేటి యువత పనిచేయాలని అన్నారు. వీరనారి ఐలమ్మ పోరాట చరిత్ర ఉద్యమకారులకు ఎంతో స్పూర్తిదాయకమన్నారు. దేశవ్యాప్తంగా జన కుల గణన జరిగితేనే మన రాజకీయ వాటా మనకు లభించే అవకాశాలు ఉన్నాయని అన్నారు.వీరనారి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం చేయడం బహుజనుల విజయమని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా బట్టలు ఉతికే కులస్తులను ధోబీలుగా పిలువాలని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ద్యాప నిఖిల్ రెడ్డి.

కల్వకుర్తి సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని మాధార గ్రామానికి చెందిన ఎక్కే మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబాని పరామర్శించి, భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలియజేశాడు. తక్షణమే ఆర్థిక సాయం గా కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక పూజా నిమజ్జన యాత్రకు హాజరుకావాలని డా, ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం అందించిన

### - చేగువేరా యూత్ అసోసియేషన్ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గూడూరు వారి చేగువేరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమానికి మరియు వినాయక నిమజ్జన యాత్రకు హాజరుకావాలని, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన చేగువేరా యూత్ అసోసియేషన్ సభ్యులు, డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ పూజా కార్యక్రమానికి తప్పకుండా వస్తానని గణేష్ నిమజ్జన యాత్రను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చేగువేరా యూత్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు



## వీరనారి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం రెండు రోజుల్లో ప్రభుత్వం జీవో విడుదల చేసే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 19(వార్త మిర్రర్):

హైదరాబాద్ కోటి మహిళా కళాశాల పేరును వీరనారి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా నామకరణం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లుగా సమాచారం కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాం. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రెండు రోజుల్లో జీవో విడుదల చేసే అవకాశం ఉందని ఇంతకుముంటే అందిన సమాచారం. కావున జీవో విడుదల చేయడం వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ అని పేరు పెట్టడం యావత్ తెలంగాణ రజక కులస్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం . రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ రానున్న రోజుల్లో రజక కులస్తుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేయాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కార్మికులుగా గుర్తించాలని ?45 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని జనగామ జిల్లాకు పేరు పెట్టాలని ఇనాం భూములు ప్రభుత్వం తిరిగి రజకులకు ఇప్పించాలని చెరువులపై హక్కు కల్పించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు అవకాశాలు కల్పించాలి రజక ఫెడరేషన్ కు చైర్మన్ ను నియమించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి

### కేకు కట్ చేసి అశోక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా నాయకురాల్లు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 19,వార్త మిర్రర్, గురువారంరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదినోత్సవం సందర్భంగా మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి కేకు కట్ చేసి అశోక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా నాగమణి గారు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో, సామాజిక స్పృహతో ప్రజలకు చేరువై అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా పట్టాభిషిక్తుడై, ప్రజల హృదయాలను గెలుచుకుని, తన మంచితనంతో ప్రజల అభిమానాన్ని గెలుచుకుని అభిమాన నాయకుడయ్యాడు పైడాకుల అశోక్ గారని అన్నారు. సీతక్క గారి కష్టాల్లో వెన్నంటి తోడుగా నిలిచి, నీతి, నిజాయితీ, నిబద్ధతతో నిఖార్సైన నాయకుడిగా పేరు గాంచి ప్రతి ఒక్కరికీ అభిమాన నాయకుడయ్యారు అని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజు కార్యక్రమాలు చేసుకోవాలని, నిండు, నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, ఇంకా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ, సేవా భావంతో ముందుకు



సాగాలని ఆకాంక్షిస్తు, మరొకసారి అశోక్ గారికి మండల మహిళా కాంగ్రెస్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల అహల్య, గోపిదాసు వజ్రమ్మ, కట్ల ప్రమీల, మాజిత, రుచిత, మణెమ్మ, కొమ్మరాజు నాగమణి, సమ్మక్క, లక్ష్మి, చిట్టెమ్మ, ఇమ్మడి విజయ, తులసి, గోల్కొండ విజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా రధ సారధి పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు

మంగపేట, సెప్టెంబర్ 19,వార్త మిర్రర్,

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం రోజున మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు యంగ్ %ఽ% డైనమిక్ లీడర్ లి పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలులి ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జిల్లా మండల నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.కష్టసుఖాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు సేవ చేస్తున్న మనసున్న నాయకుడు పైడాకుల అశోక్ గారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పుట్టినరోజు సందర్భంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులతో మండలం లోని కస్తూరిబా వృద్ధాశ్రమానికి వెళ్లి క్వింటా బియ్యం మరియు పండ్లను వృద్దులకు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లి అనారోగ్యం తో ఉన్నవారిని పరామర్శించి వారికీ పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేయటం జరిగింది..........ఈ కార్యక్రమం లో మండలం లోని జిల్లా నాయకులు,



నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



## 100శాతం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ::::రుణమాఫీ కాని రైతులందరూ ఈరోజు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి,సుభాష్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లను పోలీసు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....సిఎం రేవంత్ రెడ్డి 100శాతం రుణమాఫీ చేస్తాం అని సగం మంది రైతులకు కూడా రుణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడు అని అన్నారు. రైతుల అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండు చేశారు.ప్రజాభావన్ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అని అన్నారు. కాంగ్రెస్ హయంలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా అణిచివేస్తుంది అని తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటాం అని పేర్కొన్నారు.




## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణ పరిధిలోని 15వ వార్డు లో వయో వృధుల వసతి గృహం ఆవరణలో మున్సిపల్ కార్మికులు మరియు పార్టీ శ్రేణులతో కలిసి స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమాన్ని చేపట్టమాని పేర్కొన్నారు.అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, రోడ్లను శుభ్రం చేయడం, మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించడం, ఇళ్లలోని చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు పంపడం, చెత్త సేకరించే వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను అమర్చడం వంటి కార్యక్రమాలు చేయనున్నారు.తాగునీటిని అందించే ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువులను సంరక్షణ, కలుషితం కాకుండా చూడటం మరియు గ్రామాలు, పట్టణాల్లోని ముంపు ప్రాంతాల్లో మురుగి నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, మురుగునీటి గుంతలను పూడ్చాలి అని అన్నారు.రోడ్లకు ఇరువైపులా ఎండిపోయిన చెట్లను తీసేయడం వంటి కార్యక్రమాలు చేపట్టలాన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్, వైస్ చైర్మన్ రఫత్ అలీ, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, కౌసర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్,యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన నాయకులు సుజీత్, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రహరీ గోడ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని 15వ వార్డు పటాన్ వాడలో వృద్యాప ఆశ్రమం వద్ద ఎం జి ఎఫ్ నిధుల నుంచి మంజూరు అయినా 3.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న వరద నీటి కాలువ ప్రహరీ గోడ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,ప్రహరీ గోడ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్, వైస్ చైర్మన్ రఫత్ అలీ, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, కౌసర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్,యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన నాయకులు సుజీత్, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు - గుండాల మండలాల మధ్య ఉన్న బిక్కేరు బిడ్జిని రెండు వరుసలు చేయాలని వినతి పత్రం అందజేత

వార్త మిర్రర్ మోత్కూర్ సెప్టెంబర్ 19



బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరుకు వచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య కి మోత్కూరు గుండాల మధ్య వున్న బిక్కేరు బ్రిడ్జిని వెడల్పు చేయాలనీ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ బిక్కేరు బిడ్జి సింగిల్ ఉండటం వల్ల ఒక బస్సు కు మరో బస్సు ఎదురెదురుగా పడితే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఈ సింగిల్ బిడ్జి రహదారి ప్రధానంగా వరంగల్ జిల్లాకు వెళ్లాలన్నా పాలకుర్తి పుణ్యక్షేత్రానికి పోవాలంటే దగ్గరి రహదారి కావడంతో ప్రతిరోజు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీ, డిసిఎం వందలాదిగా వెళ్తుంటాయని చెప్పారు మూడు దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ సింగిల్ బిడ్జి అక్కడక్కడ గుంతలు తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బిడ్జిని వెంటనే రెండువరుసలు( వెడల్పు) చేసే చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం కోసం కృష్టి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య , చల్లోజు నర్సింహ్మాచారి పట్టూరి అంజయ్య ఎర్రబెల్లి మధు, దేవాంజీ పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలువురు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో పలువురు మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ చేయాలని చలో ప్రజా భవన్ కు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) బేషరతుగా ఋణమాఫీ చేయాలని కొన్ని సంఘాలు చలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.వెంకటేశ్వర్లు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావులను గురువారం తెల్లవారుజామున అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ విషయంలో ప్రజా భవన్ కు కొన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు వారు పిలుపునివ్వడం జరిగిందని ఆ ముట్టడికి పోకుండా ముందస్తుగా తమను అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరూపించారు. సిపిఐ సిపిఎం పార్టీలు ముట్టడికి పిలుపునివ్వలేదు. అయినా అక్రమంగా అరెస్టు చేసినందుకు బాధ లేదుగానీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడం చాలా బాధాకరంగా ఉందని వారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అందరూ రుణాలు తీసుకోండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని వారు అనడం అందరికి తెలిసిన విషయమేనన్నారు. ఇవాళ రుణమాఫీ విషయంలో తీసుకున్న డేట్ గాని రెన్యువల్ చేసుకున్న డేటు గాని కటాఫ్ డేట్లు పెట్టడం సరైన విధానం కాదన్నారు. 2015 నుండి 2024 జనవరి చివరి వరకు రైతులు తీసుకున్న పంట రుణాలను బేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని వారన్నారు. గ్రామాలలో వందల సంఖ్యలో రైతులు రుణాలు తీసుకుంటే ఇప్పటివరకు పదుల సంఖ్యలలో మాఫీ చేశారన్నారు.



## మండల డిజిటల్ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) డిజిటల్ పంటల సర్వే పారదర్శకంగా చేయాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్ కోరారు. గురువారం మిర్యాలగూడ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్ఫరెన్ లో ఉన్నతాధికారులు ఈ మేరకు ఆదేశించారని తెలిపారు. రైతు ప్రతి పంట సర్వే నంబర్, సబ్ డివిజన్ వారిగా సేకరించి, ఫొటోగ్రాఫ్ కూడా ఆన్ లైన్ చేయాలని కోరారు. పంటల వల్ల పారదర్శకంగా చేయాలని, దీని వల్ల సమాచారం నిక్షిప్తం అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్, ఎఇఓ లున్నారు.

## అచ్చంపేట పట్టి గ్రామ పంచాయతీకి ఆర్టీసీ బస్సు సేవలు

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు ప్రయాణికులు

### ఎమ్మెల్యే బాలు నాయక్ ధన్యవాదాలు తెలిపిన మండల అధ్యక్షుడు ఎడ్ల గిరి యాదవ్



చందంపేట సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ గత ప్రభుత్వాల నిరంకుశ పాలనకు చందంపేట మండలంలోని గ్రామాల తండాలకు ఆర్టీసీ బస్సుల రాకపోకలను ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోని గత ప్రభుత్వాల వైఖరి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజాభిమానమే ఆశీర్వాదంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తున్నారని చందంపేట మండల ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఎడ్ల గిరి యాదవ్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోని అత్యంత వెనుకబడిన మండలం చందంపేట మండలం. ఈ మండలంలో దాదాపుగా గ్రామాలు తండాలు ఎక్కువగా ఉండటం వల్ల బస్సుల రాకపోకలు లేకపోవడంతో నిత్యం విద్యార్థులు ప్రయాణికులు గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కోలేక తప్పలేదు. ఇదే విషయమై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బాలునాయక్ సానుకూలంగా స్పందిస్తూ దేవరకొండ ఆర్టీసీ వారి సౌజన్యంతో మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామపంచాయతీకి ఆర్టీసీ బస్సు సేవలను గురువారం నాడు ప్రారంభించడంతో గ్రామంలోని విద్యార్థులు ప్రయాణికులు విద్యార్థి సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గడచిన పది సంవత్సరాలలో గ్రామాలలో ఆర్టీసీ సేవలు కొన్నిచోట్ల నిలిపివేశారని ప్రయాణికులు విద్యార్థులు ఎన్నిసార్లు వేడుకున్న గత ప్రభుత్వాలు తెలియజేయునపెట్టాయని మండల అధ్యక్షులు ఎడ్ల గిరి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ప్రజాభిప్రాయమే లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందని ఆయన అన్నారు. ప్రయాణికుల విద్యార్థులు ఎదుర్కొంటున్న బస్సు సమస్యల పట్ల స్పందించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఎడ్ల గిరి యాదవ్.



## అదృశ్యమైన మైనార్టీ గురుకుల విద్యార్థులను పట్టుకున్న పోలీసులు

### విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పజెప్పిన దేవరకొండ పోలీసులు

దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ దేవరకొండ మైనార్టీ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు మంగళవారం నాడు అదృశ్యమైన ముగ్గురి ఆచూకీ బుధవారం అర్ధరాత్రి లభ్యమైంది. దేవరకొండ పట్టణంలో పోలీసులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాడు ఉదయం గురుకుల మైనార్టీ పాఠశాల నుంచి విద్యార్థులు తౌఫిక్, అబ్దుల్ రహమాన్, ముజీబ్ అదృశ్యం అయ్యారనీ వారి తల్లిదండ్రు లు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, స్పెషల్ టీంలను రంగంలోకి దింపి విద్యార్థుల ఆచూకీని కనిపెట్టారు. బుధవారం అర్ధరాత్రి 12.30 నిమిషాలకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లే దారిలో విద్యార్థులను అదుపులోకి తీసుకున్నట్లుగా ఆయన వెల్లడించారు. అనంతరం వారిని దేవరకొండ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చామని తెలిపారు. విద్యార్థుల ఆచూకీ కోసం శ్రమించిన దేవరకొండ సీఐ నరసింహులు, కొండమల్లేపల్లి సీఐ ధనంజయ, దేవరకొండ ఎస్సై అజ్మీరా రమేష్, నల్గొండ జిల్లా స్పెషల్ టీం బృందానికి, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు...

# తండ్రి మాట కోసం సైకిల్ పై పూరి జగన్నాథ యాత్ర

**మక్తల్ నుండి ఒరిస్సాలోని జగన్నాథ దర్శనానికి బయలుదేరిన తండ్రి కొడుకులు**

**తండ్రి మాట నెరవేర్చేందుకు సైకిల్ పై రథయాత్ర ప్రారంభించిన పాలమూరు నరేందర్**

**హైదరాబాదు నుండి అయోధ్య రామ మందిరం వరకు గతంలో సైకిల్ యాత్ర**

**తండ్రి మాటను జవదాటని మోడ్రన్ శ్రీరామచంద్రమూర్తి పాలమూరు నరేందర్**





దేవరకొండ సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ ::మానవత్వం మట్టి కలిసిపోతున్న ఈ రోజుల్లో జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోయి వారిని వృద్ధాప్యంలో వదిలేసి వృద్ధాశ్రమానికి ఎప్పుడు పంపిద్దామా ఎప్పుడు వీరి పీడ వదిలించుకుందామా అని కొడుకులు ఉన్న ఈ సమాజంలో ఆ శ్రీరామచంద్రమూర్తిని ఆదర్శంగా తీసుకొని తండ్రి మాట జవదాటని శ్రీరామునిగా తండ్రి కోసం తండ్రి మాట కోసం వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని తీసుకొని పుణ్యక్షేత్రాలు సందర్శించడానికి బయలుదేరిన 2024 సంవత్సరంలో మోడ్రన్ శ్రీరామచంద్రమూర్తి.. ....తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా (ఉమ్మడి మహబూబ్ నగర్) మక్తల్ గ్రామానికి చెందిన పాలమూరు నరేందర్ తండ్రి నాగప్ప. మక్తల్ గ్రామంలో వృత్తిరీత్యా సెల్ ఫోన్ రిపేరింగ్ షాప్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్న పాలమూరు నరేందర్. రోడ్డు వెడల్పు చేసే క్రమంలో తన షాపును కోల్పోవడం జరిగింది. అదే క్రమంలో ఇంట్లో తండ్రి ఎప్పుడు అన్న మాటలు గుర్తు చేసుకుంటూ తండ్రి కోరిక తీర్చాలన్న దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వేశాడు. 2024వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో తన తండ్రి నాగప్పతో కలిసి వారికున్న కొద్దిపాటి సొమ్ముతో అయోధ్య కు వెళ్లి శ్రీరాముని దర్శనం చేసుకోవాలన్న తృణ నిశ్చయంతో ఆ తండ్రి కొడుకుతో ముందుకు సాగారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో అంత దూరం వెళ్లాలంటే ఖర్చుతో కూడుకున్న పని . దాంతో పాలము నరేందర్ తన వద్ద దాచుకున్న సొమ్ముతో 40 వేల రూపాయలతో హైదరాబాద్ మహానగరంలో బ్యాటరీతో నడిచే సైకిల్ ను కొనుగోలు చేశారు. అదే తడవుగా ఫిబ్రవరి నెలలో హైదరాబాదు నుండి అయోధ్య వరకు ఆ తండ్రీ కొడుకులు సైకిల్ పై 18 రోజులలో 1300 కిలోమీటర్ల ప్రయాణించి అయోధ్య శ్రీరామచంద్రమూర్తి దర్శనాన్ని సైకిల్ పై ప్రయాణించి ఆ తండ్రికి జీవితకాల జ్ఞాపకాలను కొడుకు పాలమూరు నరేందర్ అందించారు. గడచిన కొద్ది రోజులలో తండ్రి కోరిక మేరకు తన సొంత గ్రామమైన మక్తల్ నుండి ఒరిస్సా రాష్ట్రంలోని పూరి జగన్నాథ ను దర్శించుకోవాలన్న తండ్రి సంకల్పంతో మరల కొడుకు తండ్రితో కలిసి ముందడుగు వేయడం జరిగింది. తన సొంత గ్రామం మక్తల్ నుండి ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ జగన్నాథ దేవాలయం వరకు దాదాపుగా 1200 కిలోమీటర్ల దూరాన్ని ఈనెల 17వ తేదీ న సొంత గ్రామం నుండి సైకిల్ పై బయలుదేరి తండ్రి కొడుకులు మార్గమధ్యంలో దేవరకొండ పట్టణానికి చేరుకోవడం జరిగింది. వారిని కలిసిన రిపోర్టర్లు వారిని ఎక్కడి వరకు మీ ప్రయాణం అని ప్రశ్నించగా వారు ఈ విధంగా స్పందించారు. తన తండ్రి కోసం ఆయనకున్న దైవభక్తి నిదర్శనంగా వారికున్న కొద్దిపాటి సొమ్ముతో సైకిల్ పై వారి ప్రయాణాన్ని కొనసాగిస్తూ తండ్రి మాట కోసం కొడుకు పడుతున్న తాపత్రయం గ్రామంలో అందరినీ ఆశ్చర్యపరిచింది. తన తండ్రి కోసం ఏదో చేయాలన్న తపనతో ఉన్న కొడుకులకు పాలమూరు నరేందర్ ను అందరూ కొడుకులు ఆదర్శంగా తీసుకోవాలి.. తల్లిదండ్రులను ఎప్పుడు వదిలించుకుందామన్న ఈ రోజుల్లో తండ్రి కోసం ఆయన పడుతున్న కష్టానికి ఆ దేవుడే ఆయనకు మనోస్థైర్యాన్ని సంకల్ప బలాన్ని చేకూర్చాలని వారి ప్రయాణం మరింత దైవదర్శనాలకు కొనసాగాలని కోరుకుంటూ అలుపెరగని బాటసారి కి ఆ ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ

## ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృషికి అందరూ తోడ్పాటు నివ్వాలి.... బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 19..... ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషికి తోడ్పాటునదించేందుకై బిజెపిని మరింత బలోపేతం చేయాలని, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారి మరియు, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తార్నాకలోని విజయపురి కాలనీలో ఆర్కట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ బిజెపిని మరింత పటిష్టపరిచేందుకై ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వాన్ని తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రానున్న రోజులలో బిజెపి అధికారం రావడం ఖాయమని, యువకులు మహిళలు విద్యార్థులు బీసీలు, అనేక రంగాలకు చెందినవారు విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు డాక్టర్లు ఇంజనీర్లు అడ్వకేట్లు టీచర్స్ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారని అందరూ బిజెపిలో చేరాలని మేకల సారంగపాణి అన్నారు. జిల్లా సభ్యత్వ కన్వీనర్ కనకట్ల హరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకార్షితులై ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారానారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వం ప్రబారి శ్రీమతి జయశ్రీ, కంటెస్టెంట్ కార్పొరేటర్ శారదా మల్లేష్, సేతు మహేష్,రాజేష్ నాయర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్,దేవుడు కుమార్, సతీష్, నాగేందర్, ఈఎల్ ప్రతాప్ కుమార్,కృష్ణ తేజ పాల్గొన్నారు.






## ఆయిల్ ఫామ్ విధానాన్ని రైతులు ప్రోత్సహించాలి ఉద్యానవన శాఖాధికారి

.మిర్యాలగూడ, సెప్టెంబర్ 18:-( వార్త మిర్రర్) ఆయిల్ ఫామ్ పెంపకానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఉద్యానవన శాఖ అధికారి షేక్ నసీమా అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో సబ్బిడి సేనారెడ్డి సుమారు 4 ఎకరాల్లో వేసిన ఆయిల్ ఫామ్ తోటను ఆమె సందర్శించి మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మొక్కలకు అందించే ఎరువుల ఫెర్తిగేషన్ విధానాన్ని ప్రయోగాత్మకంగా కార్యక్రమంలో జైన్ కంపెనీ ప్రతినిధి గోవింద్, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ లు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలసిన జోన్ -3 మరియు జోన్ -4 కమిషనర్లు



విశాఖపట్నం వార్త మిర్రర్ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ని జోన్ -3 కమిషనర్ శివ ప్రసాద్ మరియు జోన్ -4 కమిషనర్ మల్లయ్య నాయుడు శివాజీపాలెం నివాసంలో పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ రోజు జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే వంశీని కలిశామని తెలిపారు.

## 21న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి : ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 19 .....కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళా మెస్రం నీలాభాయి పైన ఆటో డ్రైవర్ ముగ్గుమ్ అనే వ్యక్తి లైంగిక అత్యాచారం, హత్యాయత్నాని ఖండిస్తూ బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘటనకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఆదివాసీ మహిళ సంఘం, ఆదివాసీ రైతు సంఘం,ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్ర బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనేతర వలసవాదులు షెడ్యూల్ ఏరియా ఆదివాసుల హక్కులు,చట్టాలను ఉల్లంగించి స్థానిక ఆదివాసులపై దాడులు,దౌర్జన్యాలు మహిళలపై అగస్యాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం కళ్లు మూసుకొని ఉండటం దారుణమన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాలు, హక్కులను ఉల్లంఘిస్తూ ఆదివాసుల ఉనికికే ప్రమాదం ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్న వలస వాదులకు వత్తాసు పలుకుతున్న ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని శాఖలఅధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయక ఆదివాసులను బలి పశువులను చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు, చట్టాలు 1/70 యాక్టు, పెసా గ్రామసభ లను పకడ్బందీగా అమలు చేసి మా ఊళ్లో మా రాజ్యం కొనసాగేలా అధికారులు, రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నీ ఏజెన్సీ ప్రాంతాన్ని మరో మణిపూర్ గా మారక ముందే రాష్ట్ర ప్రభుత్వం, 5వ షెడ్యూల్డ్ ప్రాంతం ప్రత్యేక పాలన అధికారి రాష్ట్ర గవర్నర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి మద్దతుగా తలపెట్టిన బంద్ విజయవంతం కోసం విశ్వవిద్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, అన్ని రకాల వ్యాపార సముదాయాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు బంద్‌కు సహకరించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు పిలుపునిచ్చారు.



## ఉత్సాహంగా విగ్నేశ్వరుని నిమర్జనం

ఆమనగలు సెప్టెంబర్ 19 వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా వెల్జాల్ గ్రామంలోని బిసి కాలనీ,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సివిల్, శ్రీనివాస్ యాదవ్ హాజరై గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవకమిటీ సభ్యులు గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.




## ద్రావిడ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో ఆది హిందూ సమ్మేళనం... ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 19 .....కార్తీక మాసం లో ద్రావిడ దార్మిక పరిషత్ ఆధ్వర్యంలో ఆది హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు తన 54 వ పుట్టినరోజును ఉస్మానియా లా స్కాలర్స్ మరియు వివిధ సంఘాలు ఘనంగా తన కార్యాలయంలో జరిపారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విదేశీ ఆర్య సంతతికి చెందిన ఇండియా ఎన్డీఏ కుటములు 78 సవ త్సరాలుగా స్వదేశీ ద్రావిద్యులను పరిపాలిన్నారని వారి నుండి అధికారాన్ని సాధించడమే ద్రావిడా ధార్మిక పరిషత్ లక్ష్యం అని ఆయన అన్నారు.



## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి రెండవ పిఆర్ సీ అమలు చేసి, వేతనాలు పెంచాలి

### సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 19

తెలంగాణ పంచాయతీ రాజ్ 2024 సెప్టెంబర్ నెలలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర%శీ%లో అన్ని గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న కార్మికులందరికీ 10 లక్షల ఇన్సూరెన్స్ పోస్టాఫీసు నందు, ఏదైనా బ్యాంక్ నుండి ఇన్సూరెన్స్ భీమా అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వులను ప్రకారం గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం ఇచ్చిన వెంటనే జిల్లా పంచాయతీ అధికారిని అదేశించినారు. ఈ యొక్క వినతి పత్రం జిల్లా పంచాయతీ అధికారి సెక్షన్ కార్యాలయంలో ఇవ్వటం జరిగింది. మరియు ప్రభుత్వ పరిధిలోని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, రెండవ పి ఆర్ సీ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గురువారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ, అధ్యక్షులు, కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి, పులి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు, వంగ రాజేశం, జిల్లా కమిటీ సభ్యులు, సాతాళ్ల రాజేందర్ ఆధ్వర్యములో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## తన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని తమకు న్యాయం చేయాలని అంగవైకల్య మహిళా వినతి

మిర్యాలగూడ సెప్టెంబర్ 19:-( వార్త మిర్రర్) తన భూమిని అన్యాయంగా పట్టా చేసుకున్నారని, న్యాయం చేయాలని మందుల అడివమ్మ కోరారు. అంగ వైకల్యంతో మూడు నెలలుగా జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరిండెంట్, రెవిన్యూ డివిజన్ రాజస్వ మండలాధికారి, మిర్యాలగూడ తహశిల్దార్ లకు ఎన్ని మార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు కి అంగవైకల్యంతో కార్యాలయంలోకి వెళ్లలేక అడివమ్మ కోడలు, మనువడితో దరఖాస్తు చేసుకున్నారు. నాకు తగు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను పేరు పేరున విన్నవించుకుంటున్నానన్నారు.

## సమస్తాన్ మండల కేంద్రంలో రికార్డు స్థాయిలో పలికిన గణనాథుడి లడ్డు ధర

### 66.516 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న గణేష్ యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర ను గురువారం రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు..శ్రీ గణనాథుడి మహా ప్రసాదం లడ్డూను హైదరాబాద్ వాస్తవ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త గణేష్ యాదవ్ 66,516 /- (అరవై ఆరు వేల ఐదు వందల పదహార్ల రూపాయలు)కు కైవసం చేసుకున్నారు. లడ్డు విజేత గణేష్ యాదవ్ మాట్లాడుతూ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన గణనాథుడి వద్ద దైవత్వం ఉట్టిపడేలా సంస్కృతి, సాంప్రదాయాల పద్ధతులలో నిత్యం పూజలు నిర్వహించి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఆ మహా పూజలు అందుకున్న గణనాథుడి లడ్డుని పొందాలని నిర్ణయించుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు గణేష్ నిమజ్జన యాత్ర అని సంస్థాన్ నారాయణపురం పురవీధుల గుండా యువకుల ఆటపాటలతో చిన్నారుల నృత్యాలతో గ్రామ ప్రజలను ఆకట్టుకునేలా గణేష్ నిమజ్జన యాత్రను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యువత మహిళలు చిన్నపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం - డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 18

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి 13వ వార్డు రాంనగర్ లో అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ బుధవారం రోజున డాక్టర్ శ్వేతా ప్రియాంక,సుధీర్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తనంతరం డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్ దంపతులు పాల్గొని, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత సంవత్సరం లడ్డుగా విజేత చెరుకు రాకేష్ అభ్యుదయ యూత్ ఉత్సవ తరపున సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్త,తాడూరి పరమేష్,అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్గాల కుమార్ గౌడ్, తూర్పునూరు బాబు గౌడ్,చెరుకు అశోక్ గౌడ్, తూర్పు నూరి నరసింహ గౌడ్,తూర్పునూరి రవి గౌడ్,చెరుకు శీను గౌడ్, తూర్పునూరి జంగయ్యగౌడ్,బాలగోని నరసింహ,తూర్పునూరి మల్లేశం గౌడ్, చెవగోని మహేష్ గౌడ్,ఉప్మాగుల శ్రీశైలం గౌడ్,ఉప్మాగుల వెంకటేష్ గౌడ్,కళ్లెం నాగరాజు గౌడ్, సందగళ్ళ నాగరాజుగౌడ్, తూర్పునూరి లింగస్వామిగౌడ్,చెవగొని గణేషగౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## విశాఖపట్నం వెస్ట్ నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ గణ బాబు ప్రారంభించారు.

విశాఖపట్నం వార్త మిర్రర్ కోరమండల్ గేట్ ఎదురుగా, మరియు గాజువాక డిపో ఎదురుగా పశ్మ నియోజకవర్గం శాసనసభ్యులు శ గణబాబు, చేతుల మీదుగా అన్నా క్యాంటీన్ పున ప్రారంభించారు. పేదవారితో కలిసి ఆయన కుటుంబం సమేతంగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, అధికారులు, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ ముందస్తు అరెస్ట్

వార్త మిర్రర్ శంషాబాద్

గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతు లేకుండా రైతులందరికీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేసి వెంటనే రైతు ఖాతాలో చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ హైదరాబాద్ ప్రగతి భవన్ ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ తరఫున గురువారం తెల్లవారు జామున 6 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరి వెళుతున్న మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాసును శంషాబాద్ పట్టణ పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశామని తెలిపారు..



## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా కుదిరే అంజయ్య

మందమర్రి సెప్టెంబర్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి మండల అధ్యక్షులుగా కుదిరే అంజయ్యను నియమిస్తూ బుధవారం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుదిరె అంజయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో మండల. అధ్యక్షునిగా నియమించినందుకు బీసీల ఐక్యత కోసం నా వంతుగా కృషి చేస్తూ సంఘం బలోపేతం కోసం,బీసీ బీసీ కులాలను సంఘటితం చేస్తానని అన్నారు.బీసీ కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బత్తుల సతీష్ బాబు,కోశాధికారి కదలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్పురి నర్సోజి పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

### -ఎండాకు తెగులు నివారణకు సూచనలు -

### -వ్యవసాయ శాఖ ఏడిఏ భానోత్ ప్రసాద్. -

మందమరి సెప్టెంబర్ 19 : వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని పొన్నారం గ్రామంలో వరి పొలాలను చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ గురువారం పరిశీలించారు.ఈసందర్భంగా వరిలో బాక్తీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశిస్తున్నదని,గుర్తించి రైతులకు పలు సూచనలు చేశారు.వరిలో ఎండాకు తెగులు ఆశించినప్పుడు ఆకులు చివరల నుండి ఎండిపోతాయని తద్వారా తగినన్ని పిలకలు గొలకలు వేయక యాభై శాతం వరకు దిగుబడులు తగ్గుతాయన్నారు.తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా కార్బెనడజిమ్ వంటి శిలీంధ్ర నాశినిని 1గ్రా.లీటరు నీటికి కలిపి పైరుపై పైపాటుగా పిచికారి చేసుకోవాలని అన్నారు.తెగులు తీవ్రత అధికంగా ఉంటే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా లేదా అజాక్సీస్ట్రోబిన్ 1 మిల్లి.లీటర్ తో పాటు ప్లాంటామైసిన్ 0.1 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని ముఖ్యంగా నత్రజని సంబంధ ఎరువులు తక్కువ మోతాదులో ఎక్కువ దఫాలుగా వేసుకోవాలని సూచించారు.రైతులు పంటల సస్యరక్షణలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి కనకరాజు,గ్రామ రైతులు పెంచాల మధు, రంజిత్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఢీకొండ అన్నయ్య భవనం కూల్చివేత

**అనుమతి ఒకచోట నిర్మాణం మరోచోట**

**ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం**

**ముందుగానే నోటీసులు భారీగా పోలీసుల మోహరింపు**





మందమర్రి సెప్టెంబర్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టిన భవనాల కూల్చివేతలు మొదలయ్యిందా. హైదరాబాద్ తరహాలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా లాంటి కొరడా ఝులిపించనున్నారా అనే వాదనలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ తరుణంలోనే జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కు పాదం మోపుతూ, మున్సిపాలిటీలోని సర్వేనెంబర్. 42 లో అక్రమ నిర్మాణాలను పోలీసుల సహాయంతో మున్సిపల్, రెవెన్యూ అధికారులు కూల్చి వేస్తూ, బిఆర్ఎస్ నాయకుడు ఢీకొండ అన్నయ్య భవనాన్ని గురువారం కూల్చివేశారు. కాగా అన్నయ్య భవనం నిర్మాణానికి అనుమతి ఒకచోట ఉండగా నిర్మాణం మరోచోట జరిగింది. డీకొండ అన్నయ్య సర్వేనెంబర్.40 లో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకున్నప్పటికీ ప్రభుత్వ భూమైన సర్వేనెంబర్. 42 లో జి ప్లస్ త్రీ భవనం నిర్మించాడు. ఈ విషయమై ఏడాది నుండే అధికారులు నోటీసులు అందజేశారు. దీనిపై కోర్టుకు వెళ్లి అన్నయ్య స్టే తెచ్చుకున్నాడు. స్టే ఉన్నప్పటికీ అన్నయ్య మెల్లమెల్లగా నిర్మాణం జరుపుతుండడంతో మున్సిపల్ అధికారులు మరోసారి నోటిసులు జారీ చేసి, గురువారం భవనాన్ని కూల్చివేశారు. సర్వేనెంబర్. 42 లో అక్రమంగా నిర్మాణాలు చేసిన ఇంటి యజమానులకు మున్సిపల్ అధికారులు ముందుగానే నోటీసులు అందజేశారు. ముందస్తు ప్రణాళికతో ఇంటి యజమానికి గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి బంధువుల ఇంటి వద్దకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేతల వద్ద పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సముదాయానికి వెళ్లే రహదారి కావడంతో పెద్ద సంఖ్యలో జనాలు గుమ్మిగూడారు.

# బంగారం ధరలకు మళ్లీ రెక్కలు.. రీజన్స్ ఇవే



మొన్నటి దాకా భగ్గుమన్న బంగారం ధరలు..ఇప్పుడిప్పుడే నేల మీదకు దిగివస్తున్నాయి. పండుగ వేళ వీసమెత్తు బంగారమైనా కొనాలనుకునే మగువలకు..ఇది గుడ్ న్యూసే. అయితే ఈ గోల్డెన్ డేస్ ఎన్నో రోజులు ఉండవంటున్నారు.. మార్కెట్ ఎక్స్‌పర్ట్స్. ఫెడ్ వడ్డీ రేట్ల ఎఫెక్ట్‌తో..పుత్తడి ధరలు మళ్లీ భగ్గుమనే ప్రమాదం ఉందంటున్నారు. మరి ఆలోచిస్తే ఆశాభంగమేనా..? ఫెడ్‌కు.. గోల్డ్‌కు సంబంధమేంటి..?మొన్నటిదాకా భగ్గుమన్న బంగారం ధరలు.. ఇప్పుడిప్పుడే దిగివస్తున్నాయి. వరుసగా మూడో రోజు కూడా గోల్డ్‌రేట్లలో తగ్గుదలే కనిపించింది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర.. 6 వేల 825 రూపాయలుగా ఉంది. అయితే ఈ ఉపశమనం కొన్ని రోజులే అంటున్నారు..ఎక్స్‌పర్ట్స్. వడ్డీరేటు 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్ గత కొన్ని నెలలుగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న చర్చకు తెరదించుతూ.. వడ్డీ రేట్లను తగ్గించింది అమెరికా ఫెడ్ రిజర్వ్. ప్రస్తుతం 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్..ఈ ఏడాది చివరిలోగా మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉంది. పడిపోతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు నిరుద్యోగాన్ని కట్టడి చేయడానికి ఫెడ్ రిజర్వ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఫెడ్ రేట్లు తగ్గడం నాలుగేళ్లలో ఇదే తొలిసారి. కొవిడ్ సంక్షోభం తర్వాత కూడా ఇదే తొలి వడ్డీ రేట్ల తగ్గుదల. దేశ ఆర్థిక వృద్ధితోపాటు జాబ్ మార్కెట్‌కు ఊతమిచ్చేలా..రానున్న సమీక్షల్లో వడ్డీ రేట్లను మరింత తగ్గిస్తామని ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలిచ్చారు. ఫెడ్ రిజర్వ్ బాటలోనే మరిన్ని దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు రెండు నెలల్లో అమెరికా ఎన్నికలు ఉండడంతో వడ్డీ రేట్ల తగ్గింపు నిర్ణయం కీలకంగా మారింది. బ్యాంకుల నుంచి లోన్ తీసుకునే వినియోగదారుల నుంచి..వ్యాపారస్తుల వరకు ప్రతి రంగానిపై దీని ప్రభావం ఉంటుంది. ఫెడ్ రిజర్వ్ బాటలోనే మరిన్ని దేశాల సెంట్రల్ బ్యాంక్‌లూ వడ్డీ రేట్లను తగ్గించవచ్చని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించడంతో ఇన్వెస్టర్లు..ఒక్కసారిగా పసిడి పెట్టుబడులపై దృష్టి పెట్టారు. దీంతో అంతర్జాతీయంగా బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 22 డాలర్లు ఎగబాకి 2,600 డాలర్లకు చేరింది. దీని ప్రభావంతో దేశీయ మార్కెట్‌లోనూ బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ ఆగస్టులో 10.06 బిలియన్ డాలర్లకు పెరిగిన దిగుమతిలు బంగారమంటే భారతీయలకు లోహం కాదు..అదొక సెంటిమెంట్. పిసరంత బంగారమైనా ఇంట్లో ఉండాలనేది 140 కోట్ల ఇండియన్ల కామన్ సెంటిమెంట్. దీంతో బంగారానికి డిమాండ్ పెరగడమే తప్ప తగ్గిన పరిస్థితులు లేవు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఇటీవలి బడ్జెట్‌లో బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని..15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. ఇక పండగ సీజన్ డిమాండ్‌తో దేశంలోకి బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ఆగస్టు నెలలో దిగుమతులు డబుల్ అయ్యాయి. గతేడాది ఆగస్టులో 4.83 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని భారత్ దిగుమతి చేసుకోగా.. ఈ ఏడాది 10.06 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే నెల దసరా, దీపావళి వంటి పండుగలు ఉండడంతో..రానున్న రోజుల్లో బంగారం డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు..వ్యాపారులు. డిమాండ్ ఉన్నా ఉత్పత్తి మాత్రం లేదు మన దేశంలో బంగారానికి భారీ డిమాండ్ ?ఉన్నా.. మనదగ్గర ఆ స్థాయిలో ఉత్పత్తి లేదు. దీంతో అంతర్జాతీయ దిగుమతులే ఆధారం. ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో చైనా తర్వాతి స్థానంలో భారత్ నిలుస్తోంది. భారత్ మొత్తం దిగుమతుల్లో ఒక్క బంగారం వాటానే 5 శాతం. సెంట్రల్ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలకు తోడు వడ్డీ రేట్లపై యూఎస్ ఫెడ్ వైఖరి కారణంగా..అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఆ ఎఫెక్ట్ భారత మార్కెట్‌ను కూడా తాకే అవకాశం ఉందంటున్నారు. దీంతో పసిడి కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు పుత్తడి ప్రియులు.

# ఫ్లిప్‌కార్ట్‌ని ఏకిపారేస్తున్న నెటిజనులు.. కారణమేమిటంటే




ఇలాంటి ఫ్లిక్ కార్ట్ ప్రకటించిన ఓ భారీ డిస్కౌంట్ పై విమర్శలు వెల్లువెత్తాయి. స్టార్ట్ ఫోన్ పై భారీ తగ్గింపు ప్రకటించగా ఖాతాదారులు వాటిని బుక్ చేసుకున్నారు. అయితే ఆ స్మార్ట్‌ఫోన్ ఆర్డర్లు రద్దు కావడంతో ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లిక్ కార్డ్ మోసానికి పాల్పడిందంటూ సోషల్ మిడియాలో (ఎక్స్)లో అనేక పోస్టులు పెడుతున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..ఆన్‌లైన్ మార్కెట్ నేడు విపరీతమైన ఆదరణ పెరిగింది. ఇంటి దగ్గరే ఉండి మనకు అవసరమైన అన్ని వస్తువులను సులభంగా కొనుగోలు చేసే అవకాశం ఉంది. దీంతో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆన్ లైన్ వ్యాపార సంస్థలు అనేక డిస్కౌంట్లను ప్రవేశపెడుతున్నాయి. ఫెస్టివల్ సేల్, మెగా సేల్, డిస్కౌంట్ల పేరుతో విక్రయాలు జరుపుతున్నాయి. వీటికి కస్టమర్ల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుంది. ఇలాంటి ఫ్లిక్ కార్ట్ ప్రకటించిన ఓ భారీ డిస్కౌంట్ పై విమర్శలు వెల్లువెత్తాయి. స్టార్ట్ ఫోన్ పై భారీ తగ్గింపు ప్రకటించగా ఖాతాదారులు వాటిని బుక్ చేసుకున్నారు. అయితే ఆ స్మార్ట్‌ఫోన్ ఆర్డర్లు రద్దు కావడంతో ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లిక్ కార్డ్ మోసానికి పాల్పడిందంటూ సోషల్ మిడియాలో (ఎక్స్)లో అనేక పోస్టులు పెడుతున్నారు. ఆ పోస్టులతో చేసిన వ్యాఖ్యాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.అసలు విషయమిదే..ప్రముఖ ఆన్ లైన్ రిటైలర్ అయిత ఫ్లిప్ కార్ట్ కు ఖాతాదారులు భారీగానే ఉన్నారు. అయితే వారి ఆగ్రహానికి మోటరోలా జీ85 5జీ (128జీబీ) స్మార్ట్‌ఫోన్ కారణంగా మారింది. దీనిపై 99 శాతం తగ్గింపును ప్రకటించారు. కేవలం రూ. 179కే ఖాతాదారులు పొందే అవకాశం ఉందంటూ ఫ్లిప్ కార్ట్ కు చెందిన ఫైర్ డ్రాప్స్ ప్లాట్‌ఫాంలో ప్రదర్శించారు. ఈ ఫోన్ అసలు ధర రూ.17,999, భారీ డిస్కౌంట్, డెలివరీ ఛార్జీలతో కేవలం రూ. 222కు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. దీంతో అనేక మంది దీనికి ఆర్డర్లు పెట్టారు.క్యాన్సిల్ అయిన ఆర్డర్లు..ఫ్లిప్ కార్ట్ ద్వారా తన ఉత్పత్తులను విక్రయించుకునే గ్రాగూడ్స్ సంస్థ ఖాతాదారుల ఆర్డర్లను అంగీకరించింది. కానీ గంటల వ్యవధిలోనే ఆర్డర్లు అకస్మాత్తుగా రద్దు అయ్యాయి. దీనిపై కస్టమర్లు షాక్ అయ్యారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా ఎక్స్ లో అనేక పోస్టులు పెట్టారు. ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపులకు సంబంధించిన తప్పుడు వాగ్దానంతో తమను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. చాలా మంది తమ ఆర్డర్లను రద్దు చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు.ఎక్స్ లో పోస్టుల దాడి..భారీ డిస్కౌంట్ పేరుతో ఫ్లిప్ కార్ట్ తమను మోసం చేసిందని కస్టమర్లు ఆరోపించారు. ఛ%టశ్రీఱజూఙుతీ ంఝఎ% అనే హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ లో ట్రెండింగ్‌లో ఉన్నాయి, వేలాది మంది వినియోగదారులు తమ ఆందోళనలను లేవనెత్తారు. వాటిలో కొన్ని పోస్టులు ఇవి..ఈరోజు తెల్లవారుజామున మనలో చాలామంది ఏఫ్లిప్ కార్ట్ నుంచి ఏఓక్స్ ఫైర్ డ్రాప్స్ 99 శాతం ఆఫర్ ద్వారా మోటోరోలా జీ85 5జీ (128 జీబీ)ని ఆర్డర్ చేశాం. విక్రేత గ్రాహ్‌గూడ్స్ రిటైల్ వాటిని అంగీకరించింది. ఉత్పత్తి కూడా షిప్పింగ్ చేసింది. అదే సమయంలో 18:35:48 పీఎంకి ఆర్డర్‌లను అకస్మాత్తుగా రద్దు చేసిందిఈ విషయంపై ఫ్లిప్ కార్ట్ కస్టమర్ కేర్ సేవను సంప్రదించినప్పుడు, వారు అది ధర లోపం/ఎర్రర్ అని క్లెయిమ్ చేస్తున్నారు. కానీ అది నిజం కాదు. ఆఫర్ అధికారికంగా, ఆటోమేటిక్‌గా స్పష్టంగా వర్తింపజేసింది.ఇది బగ్ కాదు, ధర లోపం కాదు, ధర లోపం కాదు. ఇది స్పష్టంగా ఫ్లిప్‌కార్ట్ ఫైర్‌డ్రాప్స్ ఆఫర్, ఇది కొనుగోలు చేసేటప్పుడు ఆటోమేటిక్ గా వర్తించింది. విక్రేత ఫోన్ కోసం కేవలం రూ .500 పరిహారం అందజేస్తున్నారు. ఆ చిన్న పరిహారం వద్దు, కానీ ఆర్డర్ చేసిన ఉత్పత్తి మాత్రమే కావాలి. మీరు ఫోన్ ఇవ్వలేకపోతే, కనీసం మూడు నుంచి నాలుగు వేల పరిహారం కావాలి.